సీఎం జగన్‌తోనే సుపరిపాలన

● విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: లావేరు మండలం బెజ్జిపురంలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సుపరిపాలన తీసుకువచ్చారని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలంలోని బెజ్జిపురం గ్రామంలో నూతన సచివాలయ, ఆర్‌బీకే భవనాలను ఆదివారం ప్రారంభించారు. ఉపాధి నిధులు రూ.40 లక్షలతో సచివాలయం, రూ.21.8 లక్షలతో ఆర్‌బీకే భవనాలు నిర్మించారు. ఈ కార్యక్రమంలో రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మీసాల శ్రీనివాసరావు, అలుపన రమణమ్మ, బొంతు సూర్యనారాయణ, గొర్లె అప్పలనాయుడు, ఛాంద్ భాషా, తవిటినాయుడు, కింతలి రమేష్‌బాబు, భాస్కరరావు, జీఈ అప్పన్న, ఏట మహేష్‌నాయుడు, పూర్ణచంద్రరావు, అప్పలనాయుడు, ఇజ్జాడ వెంకటరమణ, ఇజ్జాడ సన్యాసప్పడు తదితరులు పాల్గొన్నారు.

బుడతవలసలో హెల్త్ క్లినిక్ సెంటర్..

లావేరు మండలం బుడతవలసలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఉపాధి నిధులు రూ.17 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

బొంతుపేటలో వాటర్ ట్యాంక్..

లావేరు మండలం బొంతుపేటలో వాటర్ ట్యాంక్‌ను విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఎన్‌ఆర్‌డీడబ్ల్యూపీ, ఎన్‌డబ్ల్యూక్యూఎస్‌ఎం నిధులు రూ. 40 లక్షల వ్యయంతో ఈ పథకం నిర్మించారు. జీఈ అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

వల్లభరావుపేటలో

రణస్థలం: వల్లభరావుపేటలో రూ.40లక్షలతో గ్రామ సచివాలయ భవనం, రూ.21.8 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.17.5లక్షలతో విలేజ్ క్లినిక్‌ల నూతన భవనాలను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల్లో రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న క్షణాల్లోనే మంజూరు చేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు, పింఛన్, కుల ధ్రువీకరణ పత్రాల్లో ఏది కావాలన్నా గ్రామ వలంటీర్ల వచ్చి వివరాలు నమోదు చేసుకుని గ్రామ సచివాలయాల ద్వారా రోజుల వ్యవధిలో అందజేస్తున్నారని తెలిపారు. రైతులకు సత్వరమే విత్తనాలు, ఎరువులు అందజేయడం, ధాన్యం కొనుగోలు, పంట నమోదు, పంట నష్ట నివారణ, వ్యవసాయ పనిముట్లు అందజేయడం వంటివి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులుకు అందుబాటులోని తీసుకువచ్చామన్నారు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు ఇవి దోహదపడతాయని తెలిపారు. సీఎం జగన్ పాలనలో గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గురాన మానస, నాయకులు మైలపల్లి కామరాజు, రెడ్డి విశ్వేశ్వరరావు, చినరామినాయుడు, కిల్లారి రమణ, గొర్లె అప్పలనర్సునాయుడు, గ్రామ నాయకులు గడి సత్యం, మహంతి సత్యనారాయణ, గడి రమణ, కొత్తకోట్ల పరిసినాయుడు, కీర్తి మంగ తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న ఉమామహేశ్వరి

శ్రీకాకుళం అర్బన్: ఆనందం, ధ్యానం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని ప్రజాపిత బ్రహ్మపుత్ర సమాజం శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి డి.ఉమామహేశ్వరి అన్నారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ సభ్యులతో ఆదివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 17వ తేదీ కల్లేపల్లిలోని సంప్రదాయ గురుకులం త్యాగరాజస్వామి ధ్యాన ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. వాకర్స్ క్లబ్ ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, పి.జి.గుప్తా, ఎస్.జోగినాయుడు, ఆర్.వి.ప్రసాద్, జి.లక్ష్మి, వాసంతి, మల్లిబాబు, డాక్టర్ జి.ఎస్.రావు, కొండలరావు, ఈశ్వరరావు, మోహన్, గోలీ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఘంటశాలకు ఘనంగా నివాళులు



ఘంటశాల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గాయకులు

శ్రీకాకుళం: శ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న పెంకి నాగేశ్వరరావు సంగీత కళాశాలలో ఘంటశాల వెంకటేశ్వరరావు 50వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటశాల చిత్రపటానికి పలువురు గాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుజాతి గౌరవాన్ని, కీర్తిని ఎంతగానో వ్యాపింపచేసిన ఘంటశాలను ఎప్పటికీ మరచిపోలేమని కొనియాడారు. ఆయన పాటలు ఎంతగానో ప్రాచుర్యం పొందాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో గాయకులు కె.ఎల్.ఎన్.మూర్తి, ఎం.వి.కామేశ్వరరావు, సి.రమేష్, కె.ఫాల్గుణరావు, ఎ.బాబూరావు, డి.హేమచంద్ర, వి.జె.కె.మూర్తి, బి.శారద, రాజేశ్వరి, సోడవరం ఈశ్వరరావు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సత్తా



ప్రశంసాపత్రం, షీల్డ్ అందుకుంటున్న సంతోష్ కుమార్

రణస్థలం: విశాఖపట్నంలో శని, ఆదివారాల్లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పైడిభీమవరం విద్యార్థులు సత్తా చాటారని టైగర్ కరాటే అసోసియేషన్ మాస్టర్ శింక సంతోష్ కుమార్ తెలిపారు. సోటోకన్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్-2024 పోటీలు సినీ నటుడు సుమన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన పైడిభీమవరం విద్యార్థుల తరపున టైగర్ కరాటే మాస్టర్ సంతోష్‌కు సినీ నటుడు సుమన్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు



శ్రీకాకుళం: విఠలేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం/శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సేవలే ఉద్యోగికి మంచి గుర్తింపునిస్తుందని జేఏసీ వ్యవస్థాపకుడు జె.భీమశంకర్, మంత్రి వెంకటస్వామి, శోభారాణిలు అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఓ ప్రైవేటు హోటల్‌లో జిల్లా యునైటెడ్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఏఎస్పీ విఠలేశ్వరరావు ఆత్మీయ అభినందన సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విఠలేశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.ఎస్.వి.ప్రసాద్, సీహెచ్ కృష్ణమోహన్, వి.జగన్నాథంనాయుడు, జోగినాయుడు, మణికంఠ, శివతేజ, రమణ, ప్రభాస్, మణిశర్మ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన అరసవల్లి ఆలయ ఈవో



మంత్రి ధర్మానకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్‌బాబు

శ్రీకాకుళం రూరల్: దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతిపై అరసవల్లి ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌బాబు మంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈయనతో పాటు ఆలయ పాలకమండలి సభ్యుడు మండవల్లి రవి, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు ఉన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణం వద్దు



సమావేశంలో పాల్గొన్న రణస్థలంఫ్లై ఓవర్ వ్యతిరేక కమిటీ సభ్యులు

రణస్థలం: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణానికి చేస్తున్న సర్వేను నిలుపుదల చేయాలని రణస్థలం ఫ్లై ఓవర్ వ్యతిరేఖ కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. జే.ఆర్.పురం గ్రామస్తులు, వ్యాపారస్తులు ఫ్లై ఓవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల ప్రస్తుత నివాసాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని, వ్యాపారాల దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టవద్దని నిరసన తెలిపారు. ఈ సమావేశంలో జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ సభ్యుడు పచ్చిగుళ్ల సాయిరాం, కమిటీ సభ్యులు డీజీఎం శ్రీనివాసరావు, ఇ.తిరుపతిరాజు, అల్లు యుగంధర్, డి.రామారావు, టేకి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి

ఆమదాలవలస రూరల్: యువత మంచి మార్గంలో నడిస్తే అనుకున్న లక్ష్యాలు అధిరోహించవచ్చని సత్యసాయి సంస్థల జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు అన్నారు. మండలంలో అక్కులపేటలో గల సత్యసాయి సేవా మందిరంలో యూత్ సాధనా శిబిరం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువతతోనే దేశ భవిష్యత్ పయనిస్తుందని, ప్రతి ఒక్కరూ సేవా మార్గం ఎంచుకుని క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. సమాజ సేవ చేసేందుకు ముందుకు వస్తే దేశం అభివృద్ధి చెందుతున్నారు. దేశం మనకు ఏం ఇచ్చిందనే ప్రశ్న కాకుండా దేశానికి మనవంతు ఏం సేవ చేస్తున్నామో ప్రశ్నించుకోవాలన్నారు. సత్యసాయి సేవా సంస్థ ద్వారా రాష్ట్ర యువజన విభాగం ఆధ్వర్యంలో యువకుల కోసం యూత్ సాధనా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ జాయింట్ కోఆర్డినేటర్ సాయికృష్ణ, ఎస్.జ్యోతి, యూత్ కోఆర్డినేటర్లు శివకుమార్, పి.చరిష్మాసాయి, జిల్లా పదాధికారులు ఎస్.రామచంద్రరావు, ఎం.రవీంద్రబాబు, చంద్రమౌళి, వినోద్‌స్వరూప్, శేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



సేంద్రియ ఎరువులను తయారుచేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంతో లాభదాయకమైన పంటలు పండిస్తున్నారని ప్రకృతి వ్యవసాయం సీఆర్పీ సూర్యనారాయణ తెలిపారు. పొన్నాడ పంచాయతీలో ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేపట్టడం వల్ల అధిక లాభాలు వస్తాయన్నారు. సేంద్రియ ఎరువులను వినియోగించడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



అమ్మవారికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీగణపతి

శ్రీకాకుళం కల్చరల్: కాకివీధిలోని గ్రామ దేవత ముత్యాలమ్మతల్లి ఆలయ తొమ్మిదో వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ముందుగా అమ్మవారి నిజరూపదర్శనం, మంగళవాయిద్యాలతో భక్తులు వెళ్లి అమ్మవారికి పసుపు కుంకుమలతో ముర్రాటలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. క్షీరాభిషేకాలు చేశారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో..

మొండేటివీధిలోని లక్ష్మీ గణపతి దేవాలయం 12వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. షిర్డీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి పాలతో అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా పెన్నులు, కంకణాలు నైవేద్యంగా సమర్పించారు. వాటిని టెన్త్, ఇంటర్ విద్యార్థులకు పంపిణీ చేశారు.



విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం

జల్ జీవన్ మిషన్ పనుల పరిశీలన



సీతంపేటలో జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలిస్తున్న ఏఈఈ భాగ్యలక్ష్మి

జి.సిగడాం: మండలంలో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పనుల సమయంలో ప్రజలు సహకరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి కోరారు. సీతంపేట, పెంట గ్రామాల్లో చేపడుతున్న తాగునీటి కుళాయిల పనులను పరిశీలించారు. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పైపులైన్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.

వైభవంగా విగ్రహ శోభాయాత్ర



శోభాయాత్రలో భాగంగా వాహనాలపై విగ్రహాలు



కోలాటం ప్రదర్శన

గార: శ్వేతగిరిపై వీరవసంతేశ్వర దేవాలయాలు ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రతిష్ట చేసేందుకు తయారు చేసిన పంచలోహ విగ్రహాలకు ఆదివారం సాయంత్రం వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్ప, వల్లీదేవసమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు, గణపతి, రాజరాజేశ్వరి, నాగదేవత, నవగ్రహాలను వాహనంపై ఉంచి మంగళవాయిద్యాలు, కోలాటాల మధ్య గ్రామాల్లో యాత్రను నిర్వహించారు. మండల కేంద్రమైన గార, తాళ్లవలస, బోరవానిపేట, శాలిహుండం, పూసర్లపాడు, బూరవెల్లి గ్రామాల్లో యాత్ర సాగింది. జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు, నాయకులు గొండు భాస్కరరావు, కొంక్యాన ఆదినారాయణ తదితర ప్రజాప్రతినిధులు యాత్రలో భాగస్వాములయ్యారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మహేంద్రాడ రవికుమార్ శర్మ, బంకుపల్లి నాగరాజుశర్మ, యోగీశ్వర శర్మ, కిశోర్‌శర్మ, మహేంద్రాడ సాయిశర్మలు పాల్గొన్నారు.

విశిష్టమైంది మండుక్యోపనిషత్



నర్సింహమూర్తిని సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: దశోపనిషత్తులలో మండుక్యోపనిషత్ విశిష్టమైందని వక్త నిష్టల నర్సింహమూర్తి అన్నారు. ఉపనిషన్మందిరంలో ఆదివారం మండుక్యోపనిషత్‌లపై ప్రసంగించారు. తొలుత వక్తను మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు కోమలరావు, బాపయ్య పంతులు, తవుడు, జి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన యోగా తరగతులు

శ్రీకాకుళం కల్చరల్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఆరు రోజులుగా ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన హ్యాపినెస్ శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా టీచర్ నంబాళ్ల కల్పన మాట్లాడుతూ.. సుదర్శన క్రియవలన మానసిక, ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో 40 మంది సాధకులు పాల్గొన్నారు.

నేటినుంచి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలు



వేణుగోపాలస్వామి ఆలయం

జి.సిగడాం: సంతవురిటి గ్రామంలో గల వేణుగోపాలస్వామి ఆలయం పునఃప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ధర్మకర్త బాలబొమ్మ శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14న స్వామివారి శాంతి కల్యాణం తోపాటు భారీ అన్నసమారాధన ఉంటుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.

లలితాదేవికి ప్రత్యేక పూజలు



లలితాదేవి విగ్రహం

ఎచ్చెర్ల: మండలంలోని కె.కె.నాయుడుపేటలో గల లలితాదేవి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పాలభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వంశికుమార్, ధర్మకర్త నర్సింగరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

రహదారి పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురంలో రూ.6 లక్షల పంచాయతీ నిధులతో నిర్మాణం పూర్తిచేసిన సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ పనులను ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి ఆదివారం పరిశీలించారు. పంచాయతీలు సకాలంలో ప్రభుత్వ నిధులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులు పూర్తిచేసుకోవాలన్నారు. స్థానిక సర్పంచ్ కోన సూర్యారావు ఉన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు నీతికథలు, వేమన, సుమతీ శతకం పద్యాలు చదివించటంపై పోటీలు నిర్వహించారు. మెరుగైన ప్రదర్శన చేసిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. ప్రతీ ఆదివారం పాఠశాల విద్యార్థులకు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖర్‌రావు తెలిపారు. గ్రంథాలయ సహాయకులు బి.సూర్యనారాయ పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'



పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: లావేరు శాఖా గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని' ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం విద్యార్థులకు బాలసాహిత్యం, చిన్నారుల కథలు, పంచతంత్రం కథలు చదివించడం, చెప్పించడం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కీర్తిప్రియ, హారిక, జితేంద్రర్, వందనలు సుమతి శతకం పద్యాలు చదివి వినిపించారు. వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు గడ్డియ్య ఉన్నారు.

ఘనంగా వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం



అమ్మవారికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని చిన్నబజారు వీధిలో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. అమ్మవారికి క్షీరాభిషేకాలు, పండ్ల రసాలతో అభిషేకాలు, కుంకుమ పూజలు జరిగాయి. ఆలయ కమిటీ, వాసవీ క్లబ్ సభ్యులు తమ్మన వల్లభ, మాడిపాక సుధా, పేర్ల సురేష్, మామిడిపాక వెంకటరావు, అరసవల్లి ట్రస్టు బోర్డు సభ్యుడు మండవిల్లి రవి పాల్గొన్నారు.

రాజశ్యామలకు యంత్ర పూజలు



పూజలందుకున్న రాజశ్యామలదేవి

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలోని బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో ఆదివారం రెండో రోజు సందర్భంగా అమ్మవారికి యంత్ర పూజలు జరిగాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురాజీ ఆధ్వర్యంలో మహిళలచే కుంకుమార్చనలు, రాజశ్యామల యంత్ర పూజలు, హోమాలు నిర్వహించారు.

ఇస్కాన్ మందిరంలో భజనలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: పొన్నాడ బ్రిడ్జి వద్దగల ఇస్కాన్ జగన్నాథ మందిరంలో ఆదివారం ఉదయం భజనలు జరిగాయి. అనంతరం ఉపదేశములపై ప్రవచనం జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

చర్చిలో వివాహ వాగ్దాన జ్ఞాపకార్థ దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని టౌన్‌హాలు రోడ్డులో ఉన్న ఆర్‌సీఎం సెయింట్ థామస్ చర్చిలో వివాహ వాగ్దాన జ్ఞాపకార్థ దినోత్సవం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు దంపతులు వివాహ సమయంలో చేసుకున్న బాసలను గుర్తు చేసుకున్నారు. చర్చి ఫాదర్ బోనెల రాజు మాట్లాడుతూ.. పలు కుటుంబాలు చిన్నచిన్న కారణాలతో ఇబ్బందులు పడుతున్నారని.. అలాంటివారంతా సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు.

భగవద్గీత శ్లోకాల పఠనం



ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తున్న స్వామిజీ

శ్రీకాకుళం కల్చరల్: మానవ మనుగడకు ఎంతో ఉత్తమమైన గ్రంథం భగవద్గీత అని చిన్మయమిషన్ నిర్వాహకులు పరాత్మానంద సరస్వతి స్వామి అన్నారు. బలగలోని హరేరామ మందిరంలో ఆదివారం భగవద్గీత ఐదో అధ్యాయం కర్మసన్యాస యోగం శ్లోకాలను చిన్నారులతో పఠనం, ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని.. ఎవరైనా తమ పిల్లలను ఇక్కడి పంపవచ్చని చిన్మయా మిషన్ ప్రతినిధులు తెలిపారు.